# ఆత్మహత్యలకు అంతం ఉందా?

అనాదిగా జరుగుచున్న ఆత్మహత్యలకు పునాది ఏమిటి? చదువుకోనివారికంటే చదువుకొన్నవారే ఎక్కువగా చేసికొంటున్న ఆత్మహత్యల వెనుక ఏదైనా ఆత్మ ఉన్నదా? ఆత్మహత్య అన్నది మానసిక వైపరీత్యము అనుకొంటే మానసిక వైద్యులే ఆత్మహత్యలు చేసుకొంటున్నారన్న వార్తల వెనుక ఉన్న విపరీతం ఏమిటి?

జ్ఞానవంతుల జ్ఞానం ఆత్మహత్యలను అడ్డుకోకపోవటానికి కారణం ఏమిటి? పేదరికమే ఆత్మహత్యలకు కారణమనుకొంటే ఐశ్వర్యవంతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు? ఈ ప్రశ్నల పరంపర ఫలితం ఏమిటంటే మానవులమేధాశక్తితో ఆత్మహత్యలను ఆపుటకు వీలుకాదు.

"ఇక బ్రతకడానికి వీలుకాదు" అనే భావనతోనే మనుష్యులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. మానవ జ్ఞానానికి మించిన ఈ ఆత్మహత్యల సమస్యలకు పరిష్కారం దైవశక్తికి మాత్రమే సాధ్యం.

ఆత్మహత్యల ప్రేరేపణ వెనుక దురాత్మ (అపవాది, సాతాను) ప్రభావము కూడా ఉండును. "చావు", "చనిపో", "చంపుకో", "ఉరివేసుకో", "కాల్చుకో", "విషం తీసుకో", "ఎందుకీ బ్రతుకు", "పైనుండి దుముకు", " బావిలో పడు", "రైలు క్రిందపడు", "లోయలో పడు" అని పలువిధాలుగా మనుష్యులను దురాత్మ ప్రేరేపించును. నిరాశలోవున్న మనుష్యులు ఇది వేరొక స్వరం అని అనుకోరు తనలోనుండే ప్రేరేపణ కలుగుతుంది అనుకుంటారు.

బైబిలు గ్రంథములో మనుష్యులను చంపే దుష్టశక్తి (సాతాను)ని గురించి ఈ విధముగా చెప్పబడినది. "దొంగ దొంగతనమును, హత్యను, నాశనము చేయుటకు వచ్చును గాని మరిదేనికిని రాడు. . ."(యోహాను సువార్త 10: 10). ఈ లోకములో దొంగలు ఏ విధముగా ఎదుటి మనుష్యులను దోచుకుని, హత్యచేసి నాశనము చేస్తారో అదే విధముగా సాతాను ఆత్మ మనిషిలో ప్రేరేపణ కలిగించి ఆ వ్యక్తి తనను తానే దోచుకొని (తిట్టుకొని) ఆత్మహత్యను చేసుకొనునట్లు చేయును. అయితే బైబిలు నందు అదే వాక్యములో ఈ విధముగా చెప్పబడినది.

"గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." అని యేసు ప్రభువు చెప్పెను. కాబట్టి ఆత్మ సంబంధముగా చనిపోయే మనుష్యులకు జీవమును ఇచ్చుటకు మరియు ఆ 'జీవము' సమృద్ధిగా ఇచ్చుటకు యేసు ప్రభువు వచ్చెను. (యోహాను సువార్త 10: 10).

అనేకమంది ప్రజలు ఆత్మహత్య చేసుకొనే సమయములో యేసుప్రభువు నందు విశ్వాసముంచి ఆత్మహత్య చేసుకోకుండ ప్రభువు మార్గములో సంతోష సమాధానాలతో జీవించినారు. కాబట్టి యేసు ప్రభువు యొక్క వాక్యపు వెలుగు ప్రకాశించినపుడు ఆత్మహత్య అనే కటిక చీకటి ఆలోచన అంతరించి పోతుంది. అవును పాపమనే ఆకర్షణ నుండి, 'ఆత్మహత్య' అనే చీకటి నుండి విడుదల పొందుటకు యేసు క్రీస్తు ప్రభువును విశ్వసించవలయును.

రోమా పత్రిక 4: 25, 10: 9-10 "ఆయన (యేసు ప్రభువు) మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను."

"అదేమనగా- యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయములో విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును."

## బైబిలు వాక్యమును నమ్మి ప్రార్థన చేయుము

"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును." 1 యోహాను 1.9

**ప్రార్థన -** యేసు ప్రభువా! నా పాపమును క్షమించడానికి మీరు సిలువలో మరణించి తిరిగి లేచినారని నమ్ముచున్నాను. నా పాపములను క్షమించి నాకు శాంతినిమ్మని యేసు నామమున ప్రార్థించుచున్నాను తండ్రీ, ఆమేన్.

**ఆత్మీయ సహాయం కొరకు సంప్రదించండు.**


**GALI GANGARAJU : 94400 46393**
**JESUSCHRISTISLORDOFALL@HOTMAIL.COM**
**WWW.THEBIBLEFOUNDATION.COM**